# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ శనివారం 25-5-2024
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:01 సంచిక: 315
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

# జూన్ 27 నుంచి ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

అదే రోజు నుంచి ఫార్మసీ కౌన్సెలింగ్ కూడా..

తొలి దశ సీట్ల కేటాయింపు జూలై 12న

జూన్ 8 నుంచి ఈ సెట్ కౌన్సెలింగ్

### కౌన్సెలింగ్ తేదీలు ఇలా...

**తొలి దశ..**

| విషయం | తేదీలు |
|---|---|
| ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్ | 27.6.24 - 05.7.24 |
| ధ్రువపత్రాల పరిశీలన | 29.6.24 - 6.7.24 |
| ఆప్షన్ల ఎంపిక | 30.6.24 - 8.7.24 |
| ఆప్షన్ల ఫ్రీజింగ్ | 8.7.24 |
| సీట్ల కేటాయింపు | 12.7.24 |
| సెల్ఫ్ రిపోర్టింగ్ | 12.7.24 - 16.7.24 |

**రెండో దశ కౌన్సెలింగ్...**

| విషయం | తేదీలు |
|---|---|
| ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్ | 19.7.24 |
| ధ్రువపత్రాల పరిశీలన | 20.7.24 |
| ఆప్షన్ల ఎంపిక | 20.7.24 - 21.7.24 |
| ఆప్షన్ల ఫ్రీజింగ్ | 21.7.24 |
| సీట్ల కేటాయింపు | 24.7.24 |
| సెల్ఫ్ రిపోర్టింగ్ | 24.7.24 - 26.7.24 |

**తుది దశ కౌన్సెలింగ్**

| విషయం | తేదీలు |
|---|---|
| ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్ | 30.7.24 |
| ధ్రువపత్రాల పరిశీలన | 31.7.24 |
| ఆప్షన్ల ఎంపిక | 31.7.24 - 2.8.24 |
| ఆప్షన్ల ఫ్రీజింగ్ | 2.8.24 |
| సీట్ల కేటాయింపు | 5.8.24 |
| సెల్ఫ్ రిపోర్టింగ్ | 5.8.24 - 7.8.24 |



### ఈసెట్ కౌన్సెలింగ్ తేదీలు ఇలా..

**తొలి దశ కౌన్సెలింగ్**

| | |
|---|---|
| ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్ | 8.6.24 - 11.6.24 |
| ధ్రువపత్రాల పరిశీలన | 10.6.24 - 12.6.24 |
| ఆప్షన్ల ఎంపిక | 10.6.24 - 14.6.24 |
| ఆప్షన్ల ఫ్రీజింగ్ | 14.6.24 |
| సీట్ల కేటాయింపు | 18.6.24 |
| సెల్ఫ్ రిపోర్టింగ్ | 18.6.24 - 21.6.24 |

**ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్**

| | |
|---|---|
| ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్ | 15.7.24 - 16.7.24 |
| ధ్రువపత్రాల పరిశీలన | 17.7.24 |
| ఆప్షన్ల ఎంపిక | 17.7.24 - 18.7.24 |
| ఆప్షన్ల ఫ్రీజింగ్ | 18.7.24 |
| సీట్ల కేటాయింపు | 21.7.24 |
| సెల్ఫ్ రిపోర్టింగ్ | 22.7.24 - 24.7.24 |
| స్పాట్ అడ్మిషన్లలో సీట్ల వెల్లడి | 24.7.24 |
| స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తికి చివరి తేదీ | 30.7.24 |



హైదరాబాద్,వేగుచుక్క న్యూస్: రాష్ట్రంలోని ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ప్రవేశానికి వచ్చే నెల 27వ తేదీ నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలుకానుంది. ఇందుకు సంబంధించిన తేదీలను ఉన్నత విద్య మండలి శుక్రవారం విడుదల చేసింది. ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకూ ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ (టీఎస్ఈఏపీ సెట్) ఉమ్మడి ప్రవేశ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. ఈ సెట్ ఫలితాలను ఈ నెల 18న విడుదల చేశారు. సెట్‌లో అర్హత సాధించిన వారికి కాలేజీల్లో కన్వీనర్ కోటా పరిధిలో ఉండే సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. కౌన్సెలింగ్ తేదీ లపై ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పలువురు ఉన్నతాధికారులు సమావేశయ్యారు. అనంతరం షెడ్యూల్‌ను విడుదల చేశారు.

12 నుంచి స్లైడింగ్...

ఒకే కాలేజీలో వివిధ బ్రాంచ్‌లు మారాలనుకునే వారు ఆగస్టు 12, 13 తేదీల్లో స్లైడింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలి. ఆప్షన్లను 13వ తేదీ ఫ్రీజ్ చేస్తారు. 16 న సీట్ల కేటాయింపు ఉంటుంది. 17వ తేదీలోగా విద్యార్థులు స్లైడింగ్‌లో కేటాయించిన బ్రాంచ్‌కు అంగీకరిస్తున్నట్టు రిపోర్టు చేయాలి.

జూన్ 8 నుంచి ఈసెట్ కౌన్సెలింగ్

డిప్లొమా కోర్సులు చేసిన విద్యార్థులు ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు నిర్వహించిన

ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఈసెట్‌లో ఉత్తీర్ణులైన వారికి

జూన్ 8 నుంచి కౌన్సెలింగ్ చేపడుతున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను కూడా ఉన్నత విద్యా మండలి శుక్రవారం విడుదల చేసింది.

# ఎమ్మెల్సీ ఎన్నిక రోజు ఉద్యోగులకు స్పెషల్ లీవ్

## ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఉత్తర్వులు



**వేగుచుక్క న్యూస్,హైదరాబాద్:** ఈనెల 27న ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ లీవ్ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, సిద్దిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సీఎల్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రైవేటు ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని చట్టంలో లేనందున తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సీఈవో సూచించారు. ప్రైవేటు కంపెనీలు, వ్యాపార సంస్థలు తమ సిబ్బంది ఓటు వేసేందుకు వీలుగా షిఫ్టులు సర్దుబాటు లేదా ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# మేడిగడ్డను సందర్శించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




**వేగుచుక్క న్యూస్,హైదరాబాద్,:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేడిగడ్డను సందర్శించ నున్నారు. వచ్చేవారం ఆయన పర్యటన ఉండనుంది. ఏ రోజున సీఎం విజిట్ చేస్తారనేది రెండు రోజుల్లో తెలియనుంది. ఈ టూర్‌లో భాగంగా ఏ మేరకు డ్యామేజ్ అయ్యింది, పనులకు ఎంతకాలం పడుతుందని అనేదానిపై ఓ అంచనాకు రానున్నారు. తాజాగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని ప్రధాన బ్యారేజ్ మేడిగడ్డ మరమ్మతులను వేగం చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. గురువారం సచివాలయంలో నిర్మాణ సంస్థ ప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులు, సీడబ్ల్యూసీ ఇంజనీర్లుతో ఆయన సమావేశం నిర్వహించారు. మేడిగడ్డ పునరుద్దరణ పనులపై ఇటీవల జాతీయ ఆనకట్టల భద్రత పర్యవేక్షణ సంస్థ

ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక ఇచ్చింది. దీని ఆధారంగా పనులు కొనసాగించాలని ఆదేశించారు. వర్షాలు వచ్చేలోగా తాత్కాలిక పనులను పూర్తి చేయాలని సూచన చేశారు. ముఖ్యంగా మేడిగడ్డ పనులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అదే సమయంలో అటు అన్నారం, సుందిళ్ల వద్ద పనులను చేపట్టాలన్నారు.




## రాష్ట్రంలో రూ. 4 వేల కోట్లు వసూలు

ఆర్ఆర్ టాక్స్ పేరుతో తెలంగాణలో వసూలు

ఆ డబ్బును రాహూల్ గాంధీకి పంపిస్తున్నారు

ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయడం అసాధ్యం

ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు




# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఈసీ అనుమతి

హైదరాబాద్,వేగుచుక్క న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. ఈసీ అనుమతి లభించిన నేపథ్యంలో వేడకులకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహించాలని నిర్ణయించారు.అదే రోజు ముందుగా గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించనున్నారు. గన్ పార్క్ కార్యక్రమం తర్వాత పరేడ్ గ్రౌండ్ ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు.

## కవిత బెయిల్‌పై విచారణ.. సోమవారానికి వాయిదా



వేగుచుక్క న్యూస్, న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్యే కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ కేసులో వాదనలను సోమవారానికి వాయిదా వేసింది ధర్మాసనం. ఈడీ అరెస్ట్ చేసిన విధానం.. కేసులో కవిత పాత్ర గురించి దర్యాప్తు సంస్థ చెప్పిన విషయాలపై కవిత తరఫున న్యాయవాది కోర్టుకు వివరించారు. దీనికి సంబంధించి ఆదివారం సాయంత్రం లోపు కౌంటర్ కాపీని కవిత న్యాయవాదికి మెయిల్ ద్వారా ఇవ్వాలని ఈడీ, సీబీఐ ని హైకోర్టు ఆదేశించింది. సోమవారం నాడు రెండు కేసుల్లో కవిత తరఫున వాదనలు పూర్తి చేయాలని హైకోర్టు ధర్మాసనం సూచించింది. మంగళవారం నాడు ఈడీ, సీబీఐ వాదనలు వింటామన్నారు న్యాయమూర్తి. అనంతరం కవిత బెయిల్ పిటిషన్లపై విచారణను సోమవారానికి వాయిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. కాగా, సీబీఐ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై శనివారం నాడు సమాధానం ఇచ్చే ప్రయత్నం చేస్తామని సీబీఐ తరఫు న్యాయవాది తెలిపారు.

# కొండచరియలు విరిగిపడి వందమంది మృతి



**వేగుచుక్క న్యూస్,పాపువా న్యూగునియా:** గ్రామంలోని కొండచరియలు విరిగిపడి సుమారు 100మందికి పైగా మృతి చెందిన ఘోర ఘటన శుక్రవారం పాపువా న్యూ గునియాలో జరిగింది. ఆస్ట్రేలియా బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ న్యూస్ నివేదిక ప్రకారం పాపువా న్యూ గునియా రాజధాని పోర్ట్ మోరెస్బీకి వాయువ్యంగా 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎంగా ప్రావిన్స్ లోని మారుమూల కౌకలం గ్రామంలో స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో 100 మందికిపైగా మరణించినట్లు స్థానికులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బండరాళ్లు, శిథిలాలు, చెట్ల కింద మృతదేహాలను తొలగించడానికి అధికారులు, స్థానికులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.




## పర్యావరణానికి సవాల్‌గా వ్యర్థాలు



## ఆన్‌లైన్‌లో యాదాద్రి సేవలు

2లో

వేగుచుక్క
TELUGU DAILY NEWS



# రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
## ఆర్టీసీ బస్సు- కారు ఢీ.. ముగ్గురు మృతి

**హైదరాబాద్:** హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు- కారు ఢీకొన్నాయి.కల్వకుర్తి నుంచి హైదరాబాద్‌కు కారు వస్తోంది. హైదరాబాద్ నుంచి శ్రీశైలంకు బస్సు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం వాసుదేవ్పూర్ గేటు సమీపంలో జరిగింది. ప్రమాదానికి కారు నుజ్జునుజ్జు అయ్యింది. మృతులు హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ వాసులుగా గుర్తించారు. 35 ఏళ్లగా శివకృష్ణ వరప్రసాద్ గౌడ్, నిఖిల్(26), మణిదీప్ (25) అందులో ఉన్నారు. ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. కారులో ఇరుక్కుపోయిన ముగ్గురి మృతదేహాలను జేసీబీ సాయంతో బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన కారు ఎవరిది? అనేదానిపై ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సివుంది.



# టిమ్స్ ఆస్పత్రులపై విమర్శలా

హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విషంచిమ్మడం బాధాకరం అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జనాభా అవసరాలకు అనుగుణంగా, అత్యాధునిక, నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించేందుకు కేసీఆర్ ఆలోచనతో హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా వేగంగా అడుగులు వేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. కానీ 5 నెలలుగా ఆ నిర్మాణాలను, పనుల పర్యవేక్షణను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, లేనిపోని ఆరోపణలు చేస్తున్నది. ఆస్పత్రులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచన పక్కనపెట్టి రాజకీయాలు చేస్తున్నది. టిమ్స్ ఆసుపత్రుల పట్ల కనీస అవగాహన కూడా లేకుండా ఆర్ అండ్ బీ శాఖ మంత్రి మాట్లాడటం దురదృష్టకరమన్నారు. టిమ్స్ ఎల్బీనగర్ ఆస్పత్రి నిర్మాణం జి ప్లస్ 14




అంతస్తులు మాత్రమే అయితే 27 అంతస్తులు అని మాట్లాడడం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు.ఎక్కువ అంత స్తులు ఉంటే పేషెంట్లు ఇబ్బంది పడతారని మొసలి కన్నీరు కార్చుతున్న మంత్రికి, ఏప్రిల్ 5, 2022న జైపూర్‌లో నాటి రాజస్థాన్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ నిర్మిస్తున్న 24 అంతస్తుల ఆస్పత్రి ఎందుకు కనిపించడం లేదు. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో నిర్మిస్తున్న 22 అంతస్తుల ఆసుపత్రి ఎందుకు కనిపించడం లేదు.? నిజంగా పేద ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, త్వరితగతిన టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు

పెంచాలి. అంతేగానీ చవకబారు వ్యాఖ్యలు చేసి స్థాయిని మరింత తగ్గించుకోవద్దని సూచిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై భూకబ్జా కేసు
### బాధితుడి ఫిర్యాదుతో చేవెళ్లలో పలు సెక్షన్ల కింద నమోదు

**వికారాబాద్,:** భారాస మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. భూ కబ్జా చేసి, అనుచరులతో బెదిరించారని సామ దామోదర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు.. జీవన్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులపైనా పోలీసులు కేసు నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లా ఈర్లపల్లి గ్రామంలో సర్వే నెంబరు 32, 35, 36, 38లో 20 ఎకరాల 20గుంటల భూమిని సామ దామోదర్‌రెడ్డి కొనుగోలు చేశారు. అతని తండ్రి పరమ్‌రెడ్డి పేరుతో ఫంక్షన్ హాల్ నిర్మించారు. 2023లో జీవన్‌రెడ్డి, అతని అనుచరులు ఫంక్షన్ హాల్ కూల్చివేసి మరో భవనం నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విషయం తెలిసి అక్కడకు వెళ్లిన తమను బెదిరించారని, బిహార్, పంజాబ్‌కి చెందిన గ్యాంగ్‌ను వాచ్‌మెన్‌లుగా పెట్టుకున్నారని తెలిపారు. రెండ్రోజుల క్రితం తమ భూమిలోకి వెళితే.. మారణాయుధాలతో బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జీవన్‌రెడ్డి తన భూమిని కబ్జా చేశారని చేవెళ్ల పీఎస్‌లో దామోదర్ రెడ్డి అనే వ్యక్తి శుక్రవారం కేసు నమోదు చేశారు. ఎర్లపల్లిలో 20 ఎకరాల 20 గుంటల భూమిని 2022లో కొనుగోలు చేశానని బాధితుడు చెబుతున్నాడు. అయితే సర్వేనెంబర్ 32, 35, 36, 38లో ఓ ఫంక్షన్ హాల్‌ను గతంలో నిర్మించుకున్నానని, తన భూమి పక్కనే జీవన్ రెడ్డి భూమి ఉందని చెప్పాడు. 2023లో ఫంక్షన్ హాల్‌ని పడగొట్టి జీవన్‌రెడ్డి తన భూమిని కబ్జా చేశాడని సదరు బాధితుడు ఆరోపిస్తున్నాడు. కబ్జా చేసిన భూమికి రక్షణగా పంజాబ్ గ్యాంగ్‌ను జీవన్ రెడ్డి పెట్టి తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తన భూమిని తనకు ఇవ్వాలని అడిగితే పంజాబ్ గ్యాంగ్‌తో మారణాయుధాలతో దాడి చేసి భయాభ్రాంతులకు గురి చేశారని సదరు బాధితుడు ఆందోళన వ్యక్తం చేశాడు. తన భూమిని జీవన్‌రెడ్డి నుంచి విడిపించాలని చేవెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. తనకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని, జీవన్‌రెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందని సదరు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులపై ఆరు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

## గనుల శాఖలో అవినీతి చెద

హైదరాబాద్:తెలంగాణ గనులు, భూగర్భ శాఖలో అవినీతి ఆరోపణలతో ఆరుగురు అధికారులపై ప్రభుత్వం వేటేసింది. గనుల శాఖలో డిప్యుటేషన్ పై జీఎంలుగా పని చేస్తున్న పాండురంగారావు, దేవేందర్ రెడ్డి, ప్రశాంతి, ప్రాజెక్టు ఆఫీసర్స్ దశరథం, తోట శ్రీధర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌లను మాతృ సంస్థలకు బదిలీ చేసింది. అధికారుల అవినీతిపై ఫిర్యాదులు రావడంతో విచారణ జరిపి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకుంటోంది. ఇటీవల ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వర్ రావును అరెస్టు చేయడం కలకలం రేపిన సంగతి తెలిసిందే.. అంతకుముందు ఫోన్ల ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ ఇన్ స్పెక్టర్ గా పనిచేసిన ప్రణీత్ రావును అరెస్టు చేసిన విషయం తెలిసిందే అదే కేసులో పోలీసు అధికారులు భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావు అరెస్టయి జైల్లో ఉన్నారు. ఎస్ ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కు రెడ్ కర్నార్ నోటీసులు జారీ కాబోతున్నాయి. బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్ కేసును తారుమారు చేసేందుకు యత్నించిన పంజాగుట్ట సీఐ దుర్గారావుపై సర్కారు సస్పెన్షన్ వేటు వేసింది. ఈ వ్యవహారాన్ని లోతుగా పరిశీలించి సంచలన నిర్ణయం తీసుకున్నది. ఠాణా మొత్తాన్ని ట్రాన్స్ ఫర్ చేయడం కలకలం రేపింది.

## నర్సింగ్ విద్యార్థిని మృతి కేసు

భద్రాచలం: భద్రాచలంలో నర్సింగ్ విద్యార్థిని పగిడిపల్లి కారుణ్య అనుమానాస్పద మృతి ఉద్రిక్తతకు దారి తీసింది. విద్యార్థిని మరణానికి నిరసనగా కాలేజీ ఎదుట ఆమె కుటుంబసభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని.. నర్సింగ్ కాలేజీని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. ఈ క్రమంలో కాలేజీకి వద్దకు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.. యాజమాన్యంతో మాట్లాడారు. అయితే ఎమ్మెల్యేతో బాధిత విద్యార్థిని బంధువులు, విద్యార్థి సంఘాలు వాగ్వాదానికి దిగాయి. నిందితుల తరఫున వచ్చారా అని నిలదీశారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో కారుణ్య బంధువులకు సర్దిచెప్పేందుకు ఎంత ప్రయత్నించినప్పటికీ వినిపించు కోలేదు. దీంతో విసుగుచెందిన ఎమ్మెల్యే అక్కడి నుంచి వెళ్లిపోయారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ నర్సింగ్ కళాశాలలో పగిడిపల్లి కారుణ్య (17) బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్నది. గురువారం తెల్లవారుజామున 3:40 గంటలకు ఓ విద్యార్థిని బాత్‌రూం వెళ్లేందుకు బయటకు రాగా కారుణ్య కళాశాల ఆవరణలో రక్తపు గాయాలతో పడి ఉన్న విషయాన్ని గమనించి తోటి విద్యార్థినులతో కలిసి హాస్టల్ వా÷-డ్గ÷న్‌కు తెలిపింది. వెంటనే 108 వాహనంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ రాత్రి 8.30 గంటలకు మృతి చెందినట్టు ఎస్పై విజయలక్ష్మి తెలిపారు. దవాఖాన వద్ద కారుణ్య తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనకు దిగగా గిరిజన, దళితసంఘాల నాయకులు మద్దతు పలికారు. భద్రాచలం ఏఎస్పీ దవాఖాన వద్దకు వచ్చి సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. కాగా కారుణ్య శరీరంపై గాయాలు ఉండటంతో విద్యార్థిని మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హాస్టల్‌లో గుర్తుతెలియని వ్యక్తులు ఆమెపై దాడి చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం కాలేజీ వద్దకు చేరుకున్న మృతురాలి బంధువులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.

## పాలిటెక్నిక్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో 2024 %-% 25 విద్యా సంవత్సరానికి గాను వివిధ పాలిటెక్నిక్ కాలేజిలలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న పాలీసెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

శుక్రవారం నాడు పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగింది. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందుగా కేంద్రాలలోకి అభ్యర్థులను ప్రవేశం కలిపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 250 కేంద్రాల్లో జరిగే ఈ పరీక్షకు మొత్తం 92,808 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు. తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఈ పాలీసెట్‌ను నిర్వహించింది. ఇక నేడు జరిగిన పరిక్షలో మొత్తం 92,808 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా.. 82809 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. మొత్తంగా 89.23% మంది పరికాశాలకు హాజరయ్యారని అధికారులు తెలిపారు. ఇక పాలిసెట్ కౌన్సెలింగ్ సంబంధించి కూడా షెడ్యూల్ విడుదలైంది. ఈ కౌన్సెలింగ్ మొత్తం రెండు విడుతల్లో కౌన్సెలింగ్ జరగనుంది. జూన్ 20న పాలిసెట్ కౌన్సెలింగ్ మొదలు కానుంది. జూన్ 22న తొలి విడత వెబ్ ఆప్షన్లు, అలాగే జూన్ 30న మొదటి విడత సీట్ల కేటాయింపు జరగనుంది. ఇక జులై 7న రెండో విడత కౌన్సెలింగ్ మొదలు కానుంది. జులై 9న రెండో విడత వెబ్ ఆప్షన్లు, అందుకు సంబంధించి జులై 13న రెండో విడత సీట్ల కేటాయింపు జరగనుంది. ఇంటర్నల్ స్లైడింగ్ పక్రియను కన్వీనర్ ద్వారా చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. జులై 21 నుండి ఇంటర్నల్ స్లైడింగ్ కి అవకాశమిచ్చారు. అందుకు సంబంధించి జులై 24న సీట్లను కేటాయిస్తారు.

## రాష్ట్రంలో రూ. 4 వేల కోట్లు వసూలు

**హైదరాబాద్:** గత ఆరు నెలలుగా తెలంగాణలో రూ. 4 వేల కోట్లు అక్రమంగా వసూలు చేసి, రాహుల్ గాంధీకి పంపిస్తున్నారని బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆరోపించారు. పరకాలలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "సాక్షాత్తూ దేశ ప్రధానమంత్రే ఈ గడ్డ మీదకు వచ్చి ఈ ప్రభుత్వం డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోందని చెప్పాడంటే ఆలోచించండి. ప్రతీ ఒక్కరూ బీజేపీ తరపున ప్రేమేందర్ రెడ్డికే ఓట్లు వేస్తామంటున్నారు. గత ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ ఏళ్లుగా టీచర్లకు జీతాలు చెల్లించడం లేదు. గతంలో కేసీఆర్ అన్యాయం చేసినందుకు ఇంటికి పంపించారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్లుగా డీఏలు చెల్లించలేదు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా తమ హామీలు నిలబెట్టుకోలేదు. ఈటల రాజేందర్ అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా హామీలు నిలబెట్టుకోలేనందుకు బుద్ధి చెప్పాలి. నిజాలు తెలుసుకుని ఓటును సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాను." అని ఆయన వ్యాఖ్యానించారు. ఎత్తిన జెండా దించకుండా, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజల కోసం పార్టీ కోసం జీవించిన వ్యక్తి ప్రేమేందర్ రెడ్డి అని ఈటల రాజేందర్ అన్నారు. "నల్గొండలో ఒక వ్యక్తి నడమంత్రపు సిరితో బీజేపీ ఎక్కడుంది అని అడిగాడు. 4 వ తేదీన తెలుస్తుందని చెప్పి వచ్చా. చాపకింద నీరులా తెలంగాణలో బీజేపీ పార్టీ బలం పుంజుకుంటోంది. చీమలు పుట్టలు పెడితే పాములు దూరినట్లు, మనమందరం కొట్లాడితే తెలంగాణ వచ్చింది. దీనిలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడు. ప్రశ్నించే గొంతు అంటూ మాట్లాడుతూ ఉంటారు ముఖ్యమంత్రి. కానీ ఇప్పుడు అధిష్టానం చేతిలో పిల్లిలా తయారయ్యారు. అధికార పార్టీలో ఉంటే ప్రశ్నించే అవకాశం ఉండదు. నేను పది రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా ఎంతోమందితో భేటీలు, మీటింగులు నిర్వహించాను. అడ్వకేట్లతో, డాక్టర్లతో, నిరుద్యోగులతో, ఉపాధ్యాయులతో, ఉద్యోగులతో, అంగన్ వాడీలతో, ప్రైవేట్ ఉద్యోగులతో సమావేశాలు జరిగాయి. వారందరూ ఎన్నో బాధలు చెప్పుకున్నారు. శాసన సభలో కొట్లాడడానికి మనపార్టీ వాళ్లున్నారు. అలాగే శాసన మండలిలో కూడా ఏవీఎన్ రెడ్డి గారితో పాటు ప్రేమేందర్ రెడ్డి కూడా కొట్లాడడానికి రెడీగా ఉన్నారు. గత రెండు దశాబ్దాలుగా ప్రజాజీవితంలో ఉన్నాం.

## పర్యావరణానికి సవాల్‌గా వ్యర్థాలు

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన పర్వత శిఖరం ఎవరెస్ట్ చెత్తకుప్పగా మారుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. పర్యాటకులకు తోడు, పర్వతారోహకులు వదిలేస్తున్న చెత్త కారణంగా పర్వత శ్రేణులు కాలుష్యం బారిన పడుతున్నాయి. ఇది మనకు తీరని నష్టం చేస్తుందని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దీనినుంచి గుణపాటం నేర్చుకోవాల న్నారు. ప్లాస్టిక్ సహా వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల పర్యావరణం దెబ్బతింటోందన్నారు.

మరో ముఖ్యంగా 8,848 మీటర్ల ఎత్తు ఉండే ఎవరెస్ట్ శిఖరంపై టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోతున్నది. ఎవరెస్ట్ అధిరోహణకు ఏటా వేలా మంది పర్వతారోహకులు వెళ్తుంటారు. వీరంతా వాడి పడేసే వస్తువులు, ఇతరత్రా వాటి వల్ల ఎవరెస్టు పర్వతం ప్రపంచంలోనే ఎత్తయిన వ్యర్థ పదార్థాల డంపింగ్‌గా మారుతున్నది. గత కొన్నేండ్ల కార్యకలాపాల వల్ల పర్వతంపై 50 టన్నుల మేర చెత్త మిగిలి ఉండే అవకాశం ఉన్నదని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎవరెస్టు బేస్ క్యాంపు వద్ద ప్రతి సీజన్‌లో 75 టన్నుల వ్యర్థాలను తొలగిస్తుంటారు. ఇంకా పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడం, దాన్ని తొలగించడం ప్రతి ఏడాది ఒక నిరంతర పక్రియగా మారింది. ఇది అత్యంత దారుణమైన నిజమని పురుషోత్తం రెడ్డి అన్నారు. ఇలాంటి వాటిని ఎలా నిర్మూలించుకోగలమో ఆలోచన చేయాలన్నారు. ఎవరెస్టు పర్వతం, దాని సమీపంలోని సాగరమాత నేషనల్ పార్క్‌కు ఏటా వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. 2014, 2017 మధ్య ఈ సంఖ్య రెట్టింపు అయింది. ప్రస్తుతం ప్రతి ఏడాది 60 వేల మంది వరకు విదేశీ పర్యాటకులు పార్కుకు వస్తున్నారు. వీరికి అదనంగా వేలాది నేపాలీ గైడ్స్ ఉంటుంటారు. వీరు ప్రతి ఏడాది 1,000 టన్నుల వ్యర్థాలను వదిలి వెళ్తారని ఒక అంచనా. అయితే ఇందులో చాలా వరకు పార్కులోనే ఉండిపోతున్నది. ప్రధానంగా పర్వతారోహణను ప్రారంభించే ఎవరెస్టు బేస్ క్యాంపు వద్ద అధికంగా వ్యర్థాలు పడి ఉంటున్నాయి. క్యాంపుల వద్ద ఉండే చెత్తను చాలా వరకు శుభ్రం చేస్తున్నప్పటికీ, పర్వతంపై ఉండే వ్యర్థాల మొత్తాన్ని క్లీన్ చేయడం సాధ్యపడటం లేదు. ఎందుకంటే అంత ఎత్తుకు వెళ్లి వాటిని సేకరించి మళ్లీ కిందకు తీసుకుని రావడం సాధ్యమయ్యే పనిగా లేదు. ఎవరెస్టుపై అత్యంత కాలుష్య ప్రాంతంగా నాల్గవ క్యాంపు ఉన్నది. ఇది పర్వతారోహకులు చివరగా ఆగే స్థలం.

## ఆన్‌లైన్‌లో యాదాద్రి సేవలు

యాదాద్రి: తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం తర్వాత ఇలా వైకుంఠంగా పేరుందిన తిరుమల తరహాలో యాదాద్రిలో ఆలయనిర్మాణం, మాఢవీధులు, స్వామివారి పూజ కైంకర్యాలు, ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు, ప్రసాదాలతో తెలంగాణ తిరుమలగా రూపుదిద్దుకుంది.తిరుమల తరహాలో యాదాద్రి సేవలను, దర్శనాలను ఆన్‌లైన్ చేయాలని యోచిస్తున్నారు. ఇది యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించే భక్తులకు శు భవార్తగా చెప్పుకోవాలి రోజు రోజుకు లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆలయ పునర్నిర్మాణం తరవాత గణనీయంగా యాత్రికుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. పెద్ద సంఖ్యలో ఆలయానికి భక్తులు వస్తున్నారు. ఈ నేపథ్యంలో యాదాద్రీశుడి దర్శనం కోరి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. తిరుపతి తిరుమల దేవస్థానం తరహాలోనే యాదాద్రి ఆలయంలో కూడా టికెట్లును ఆన్‌లైన్‌లో పొందే విధంగా ఏర్పాటు చేసింది ఈ పుణ్యక్షేత్రానికి భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. మరోవైపు వీఐపీ, వీవీఐపీ, రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తుల సిఫార్సులపై వచ్చే భక్తులకు 300 రూపాయల టికెట్‌తో బ్రేక్ దర్శనం కల్పిస్తున్నారు. రూ.150 చెల్లించి శీఘ్రదర్శనం ఆన్ లైన్ లో నమోదుకు అవకాశం ఉండగా, ప్రస్తుతం అన్ని సేవలను ఆన్ లైన్ అందుబాటులోకి దేవస్థానం తీసుకువచ్చింది. ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ను సందర్శించి టికెట్స్ బుక్ చేసుకోవచ్చు. ఇక ఇదే వెబ్ సైట్ నుంచి ఈ హుండీ ద్వారా డొనేషన్స్ కూడా ఇవ్వవచ్చు. ఆన్ లైన్ బుకింగ్ ద్వారా గంట ముందు దర్శన, పూజ కైంకర్యాలకు బుకింగ్ చేసుకునే అవకాశం యాదగిరిగుట్ట దేవస్థానం కల్పించింది. ఆన్ లైన్ బుకింగ్ లో పేరు, గోత్రం, పూజ వివరాలు, ఫోన్ నంబర్, మెయిల్ ఐడీ, తేదీ, ఎన్ని టికెట్లు, అడ్రస్, ఆధార్ నెంబర్, ఆలయ సందర్శన వేళ వంటి వివరాలు నింపాలి. ఆన్ లైన్ బుకింగ్, కౌంటర్ లో కంప్యూటరైజ్డ్ టికెట్లు పొందిన భక్తులకు తూర్పు రాజగోపురం వద్ద టికెట్లపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఆలయంలో లోనికి అనుమతిస్తారన్నారని ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.

## నేడు ఆరో దశ ఎన్నికలకు సర్వం సిద్ధం

న్యూఢిల్లీ,: దేశవ్యాప్తంగా మొత్తం 7 దశల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే 5 దశల పోలింగ్ జరిగింది. శనివారం 25 మే ఆరో దశ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ జరగనుంది. ఈ దశలో లోక్‌సభ ఎన్నికలు దేశ రాజధాని ఢిల్లీతో సహా మరో 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తంగా 58 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో ఉత్తరప్రదేశ్ 14, పశ్చిమ బెంగాల్ 8, ఢిల్లీ 7, ఒడిశా 6, బీహార్ 8 సీట్లు, హర్యానా 10 సీట్లు, జమ్మూ కశ్మీర్ 1, జార?ండ్ 4 సీట్లకుగానూ ఏకంగా 889 మంది అభ్యర్థుల బరిలో ఉన్నారు.గత నెలలో ఎన్నికల సంఘం జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్-రాజౌరీ లోక్‌సభ స్థానానికి పోలింగ్ తేదీని లాజిస్టికల్, కమ్యూనికేషన్ అండ్ కనెక్టివిటీకి సంబంధించి అడ్డంకుల కారణంగా మే 7 నుండి మే 25 కు మార్చింది. ఇక రేపు జరగనున్న ఎన్నికలకు ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.ఇక దేశవ్యాప్తంగా పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలు చూస్తే.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని సుల్తాన్‌పూర్, ప్రతాప్‌గఢ్, ఫుల్పూర్, అలహాబాద్, అంబేద్కర్ నగర్, శ్రావస్తి, డోమ్రియాగంజ్, బస్తీ, సంత్ కబీర్ నగర్, లాల్‌గంజ్, అజంగఢ్, జౌన్‌పూర్, మఛ్లిషహర్,

భదోహి

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని తమ్లుక్, కంఠి, ఘటల్, ఝర్‌గ్రామ్, మేదినీపూర్, పురూలియా, బంకురా, బిష్ణుపూర్ హర్యానా రాష్ట్రంలోని అంబాలా, కురుక్షేత్ర, సిర్సా, హిసార్, కర్నాల్, సోనిపట్, రోహ్తక్, భివానీ-మహేంద్రగఢ్, గుర్గావ్, ఫరీదాబాద్ జార?ండ్ రాష్ట్రంలోని గిరిడి, ధన్‌బాద్, రాంచీ, జంషెడ్‌పూర్ బీహార్ రాష్ట్రంలోని వాల్మీకి నగర్, పశ్చిమ్ చంపారన్, పూర్వి చంపారన్, షెయోహర్, వైశాలి, గోపాల్‌గంజ్ , శివన్, మహారాజ్‌గంజ్ ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్, పూరి, ధెంకనల్, కియోంజర్ , కటక్, సంబల్పూర్ జమ్మూ కశ్మీర్ (కేంద్రపాలిత ప్రాంతం) లో అనంతనాగ్-రాజౌరి ఢిల్లీ (కేంద్రపాలిత ప్రాంతం) లో చాందినీ చౌక్, ఈశాన్య ఢిల్లీ, తూర్పు ఢిల్లీ, న్యూఢిల్లీ, వాయువ్య ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, దక్షిణ ఢిల్లీలలో జరుగనున్నాయి.



వేగుచుక్క
TELUGU DAILY NEWS
25-5-2024



# కొనసాగుతున్న “అథ్లెటిక్” వేసవి శిక్షణ శిబిరం

## కొనసాగుతున్న “అథ్లెటిక్” వేసవి శిక్షణ శిబిరం

### పరిశీలించిన యువజన క్రీడల అధికారి దామోదర్ రెడ్డి.

**వేగుచుక్క న్యూస్, దోమకొండ**

మండలం, అంబారిపేట్ గ్రామంలో వేసవికాలం అథ్లెటిక్స్ శిక్షణ శిబిరం కొనసాగుతుంది. ఈ శిబిరాన్ని శుక్రవారం కామారెడ్డి జిల్లా యువజన క్రీడల అధికారి దామోదర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడాకారులాతో ఆయన మాట్లాడుతూ, తమ అమూల్యమైన సలహాలను, సూచనలను ఇచ్చారు. వేసవి శిక్షణ శిబిరంలో అంబారిపేట్ గ్రామ క్రీడాకారిణి, క్రీడాకారులు 30 మంది పాల్గొన్నారు. ఈశిక్షణలో భాగంగా తమ వంతు సహాయ సహకారలు అందిస్తున్నటువంటి సీనియర్ క్రీడాకారుడు, బిడిఎస్ఎఫ్ నాయకుడు నిమ్మ సురేశ్, డి.వై.యస్.ఓ దామోదర్ రెడ్డికి కోచ్ అవుసుల మహేంద్ర చారి కృత్జతలు తెలిపారు.



# నేడు”బీడీ” వేతనాల పెంపుపై చర్చలు.

**హాజరు కానున్న బీడి కంపని యాజమాన్యాలు, కార్మిక సంఘాల నేతలు.**

**వెయ్యి బీడిలకు రూ” 600 ఇవ్వాలి.**

**తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యస్, సిద్దిరాములు.**



**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, మే 24**

బీడి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు మూల వేతనాల పెంపు పై శనివారం చర్చలు జరగనున్నాయి. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే వేతన ఒప్పందం ఏప్రిల్ 31తో ముగిసింది. దీనితో కార్మిక సంఘాల డిమాండ్ మేరకు బీడి యాజమాన్యాలు చర్చలకు సిద్ధం అయ్యారు. హైదరాబాద్ లోని కొంపల్లి లో గల ప్రైవేట్ హెూటల్లో చర్చలు జరపడానికి కార్మిక సంఘాల ను ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేస్తున్న బీడీ రోలర్స్, ప్యాకర్లు, బట్టి, చటన్ తదితర 8 లక్షల మంది కార్మికులకు మూల వేతనాలు పెంపు పై ఒప్పందం జరుగనుంది. బీడీ కార్మికులకు వెయ్యి బీడీ లకు రోలర్లకు రూ”600 వేతనం పెంచాలని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు (బిఎల్ టీయు) యస్, సిద్దిరాములు డిమాండ్ చేశారు. అలాగే బీడీ ప్యాకర్లకు ఉన్న వేతనం పై 75 శాతం పెంచాలని లేదా 26000 నేల జీతం ఇవ్వాలని అన్నారు. చటన్, బట్టి కార్మికులకు నేలకు 26000 జీతం ఇవ్వాలని, 6 నెలలకు ఒక్కసారి కరువు భత్యం పెంచాలని అన్నారు, పెంచిన కరువు భత్యం 41 జిఓ ప్రకారం కట్టివ్వాలని తదితర డిమాండ్లపై బీడీ యాజమాన్యంకు తమ కార్మిక సంఘం డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. తమ డిమాండ్స్ పై యాజమాన్యాలు స్పందించి చర్చల్లో పరిష్కారానికి కృషి చేయాలని సిద్దిరాములు కోరారు.

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ



**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో తిరుమల గిరులు కిటకిటలాడుతున్నాయి. కంపార్టుమెంట్లు అన్నీ భక్తులతో నిండిపోయి , మూడు కిలోమీటర్ల వరకు భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరి ఉన్నారు. వీరికి 20 గంటల్లో దర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. క్యూలైన్లో నిలబడ్డ భక్తులు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అల్పహారం, పాలు, తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న భక్తుల రద్దీ కారణంగా జూన్ 30వ తేదీ వరకు ప్రతి శుక్ర, శని, ఆదివారాల్లో వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు చేసినట్లు వెల్లడించారు. కాగా నిన్న స్వామివారిని 65,416 మంది భక్తులు దర్శించుకోగా 36,128 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.

# స్కూల్ యూనిఫామ్‌లను సకాలంలో అందించాలి.

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.


**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, మే 24**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను సకాలంలో అందించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. స్కూల్ యూనిఫామ్ లను కుట్టే బాధ్యతలను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించగా, డిచ్పల్లి లోని మహిళా శక్తి కుట్టు కేంద్రాన్నీ కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ కేంద్రంలో కొనసాగుతున్న యూనిఫామ్ ల తయారీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని జతల యూనిఫామ్ లను సిద్ధం చేశారు, ఇంకా ఎన్ని జతలు కుట్టాల్సి ఉంది, క్లాత్ మెటీరియల్ అందుబాటులో ఉందా, ప్రతిరోజూ సగటున ఎన్ని యూనిఫామ్ లను తయారు చేస్తున్నారు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునః ప్రారంభం కావడానికి ముందే యూనిఫామ్ లు ఆయా బడులకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులందరికీ స్కూల్ యూనిఫామ్ లు అందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కొలతలకు అనుగుణంగా నాణ్యతతో



యూనిఫామ్ లు కుట్టేలా పర్యవేక్షణ జరపాలని, నిర్దిష్ట గడువులోగా తయారీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. యూనిఫామ్ ల తయారీకి సంబంధించిన ప్రగతి నివేదికలను తనకు రోజువారీగా అందించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, డీఈఓ దుర్గాప్రసాద్, ఏపీడీ రవీందర్, ఎపిఎం రజిత తదితరులు ఉన్నారు.

# ఐఏఎస్‌ల కన్ఫర్మేషన్ ప్రక్రియ వాయిదా వేయాలి: చంద్రబాబు



అమరావతి: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఐఏఎస్ కన్ఫర్మేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని యూపీఎస్సీకి తెదేపా అధినేత చంద్రబాబు లేఖ రాశారు. ఐఏఎస్‌కు రాష్ట్ర క్యాడర్ ఆఫీసర్ల ఎంపిక కార్యక్రమాన్ని మోడల్ కోడ్ ఉన్నప్పుడు చేయడం సముచితం కాదని లేఖలో పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చే వరకు వాయిదా వేయాలని కోరారు. సీఎంవోలోని వారికే పదోన్నతులు పరిమితం చేశారని ఆరోపించారు.

# బిఆర్ఎస్ నేతల పెడబొబ్బలు !

దొంగే దొంగాదొంగా అని అరవాలి. ..అల్లరి చేయాలి. గాయ్ చేయాలి. గత్తర లేపాలి. ఇప్పుడు అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ అదే చేస్తోంది. అప్పులు చేశారంటే సమాధానం లేదు. కాళేశ్వరం కుప్ప చేశారంటే మాటల్లేవు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటే ..అది పోలీసులు చేసే పనులంటూ..దాటవేత... ఒక్కటేంటి.. పదేళ్లలో తెలంగాణను చిక్కుముడులు వేసి కోలుకోకుండా దెబ్బవేసిన ఘనత కల్వకుంట వారిది. అయినా ఇంకా పెడబోబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరిగిందని అంటున్నారు. ఆరు నెలల్లోనే అస్తవ్యస్తం అయ్యిందని గావు కేకలు పెడుతున్నారు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు ఎక్కడికి వెళ్లినా అంగట్లో పెద్దమ్మలోళ్లు అరిచినట్లుగా చేస్తున్నారు. పాలేందో నీళ్లేందో తేలిపోయిందట... వద్దురా ఈ కాంగ్రెస్ పాలన అని ప్రజలు మొత్తుకుంటున్నారట..కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందట.. వడ్లకు బోనస్ కాదు కదా అసలు వడ్లే కొనడం లేదట.. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారట.. రేవంత్ ప్రభుత్వం రివర్స్ గేర్‌లో వెళ్తోందట...మంచి నీళ్లు రావడం లేదు.. కరెంటు లేదు.. పథకాలు బంద్ అయ్యాయట.. కేసీఆర్ హయాంలో రైతులకు కరెంటుకు ఇబ్బంది లేనేలేదట. కాంగ్రెస్ వచ్చాక మోటర్లు కాలిపోతున్నాయట. వడ్లకు బోనస్ బోగస్.. రైతుభరోసా రాలేదు. మహిళలకు 2500 రాలేదు.. అవ్వాతాతల కు 4 వేల పింఛన్ రాలేదు. రైతులకు 2 లక్షల రుణమాఫీ కాలేదు.. ఒక్క ఉచిత బస్సు తప్ప అన్నీ తుస్ అని అట. నిరుద్యోగులకు 4 వేల భృతి ఇస్తామని ఇవ్వడం లేదట.. ఇలా ఎందుకు జరిగిందన్న ఇంగితం లేకుండా మాట్లాతున్నారు. అడిగేవారు లేరనుకుంటున్నారు. తెలంగాణను అధోగతి పాలు చేసిన బిఆర్ఎస్ ఇప్పుడు ఎదురుదాడి చేయడం దుర్మార్గం తప్ప మరోటి కాదు. నిజంగా ఇవన్నీ ఇవ్వాలంటే రాష్ట్రం గాడిలో ఉందా లేదా చెక్ చేయాలి. కానీ కారులో వచ్చిన కల్వకుంట్ల వారు బంగారు తెలంగాణ... ధనిక తెలంగాణ అంటూ ఊదరగొట్టి కరిమింగిన వెలగపండును చేసి వెళ్లారు. వారి నిర్వాకంపై ప్రపంచ మంతా కోడై కూస్తుంటే ప్రజలకు తెలియకుండా..వారి మదిలో చేరుకుండా గత్తర లేపుతున్నారు. నిజానికి గత ప్రభుత్వాలు చేసిన పాపాలపై ఆనాటి పాలకలును నిలదీసి కక్కించేలా చట్టాలు రావాలి. ఉత్త పుణ్యానికి తెలంగాణను పూర్తిగా డొల్లగా మార్చారు. చెప్పుకుంటూ పోతే అనేక విషయాలు చర్చించవచ్చు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు అందడంలేదంటే కారణం..గత ప్రభుత్వం. ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులు క్లియర్ కావడం లేదంటే గత పాలకులే కారణం. ఇలా చెప్పుఉంటూ పోతే అనేక విధాలుగా అప్పులకుప్ప చేసి అందమైన బొమ్మను చూపారు. ప్రభుత్వ ఆస్పత్రులకు మందులు సరఫరా చేసే కంపెనీలకు బిల్లుల చెల్లింపు జరగలేదు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకూ చెల్లింపుల్లేవు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేరుకు పోయిన బిల్లులు ఇప్పటికీ క్లియర్ కావడం లేదు. ఖజానాలో సొమ్ములేక ప్రభుత్వం వీటిని పెండింగ్‌లో పెడుతోంది. దీంతో ఆయా వర్గాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. కాలేజీ యాజమాన్యాల నుంచి విద్యార్థులకు సమస్యలు ఎదురవుతుండగా, ఆస్పత్రుల్లో మందులు లభించక, ఆరోగ్యశ్రీ సేవలు సవ్యంగా అందక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీల నిర్వహణ కష్టంగా మారిందని యాజమాన్యాలు వాపోతున్నాయి. కాలేజీలను మూసేసుకునే పరిస్థితి దాపురిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు ఔషధ కంపెనీలు తమకు బకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వ ఆస్పత్రులకు మందులు సరఫరా చేయలేమంటూ చేతులెత్తేస్తున్నాయి. ఇక ఆరోగ్యశ్రీ బిల్లులు పది నెలలుగా క్లియర్ కావడం లేదని నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం అంటోంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడానికి గతంలో కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం తప్ప మరోటి కాదు. వారు చేసిన అప్పులకు వడ్డీలు తడిసి మోపెడు అయ్యాయి. నెలవారీగా సమకూరుతున్న రాబడులు.. నెలవారీ వ్యయాలకే సరిపోతుండడంతో ప్రభుత్వ ఖజానాలో సొమ్ము మిగలడం లేదు. జీతాలు చెల్లించడం గగనంగా మార్చారు. రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌ల బకాయిలు ఐదేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్నాయంటే ఎంత దారుణంగా గత ప్రభుత్వం వ్యవహరించిం దో చర్చించాలి. 2019-20 సంవత్సరం నుంచి ఫీజులను ప్రభుత్వం కాలేజీ యాజమాన్యాలకు చెల్లించక పోవడంతో అవి భారీగా పేరుకుపోయాయి. వీటికి ప్రతి ఏటా కొంత కలుస్తూ ప్రస్తుతం ఈ రెండు పద్దుల కింద రూ.6 వేల కోట్ల దాకా పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో రీయింబర్స్‌మెంట్ బకాయిలే రూ.4 వేల కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. ఫలితంగా ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని బయటికెళ్లబోయే విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

# బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై భూకబ్జా కేసు

### బాధితుడి ఫిర్యాదుతో చేవెళ్లలో పలు సెక్షన్ల కింద నమోదు

వికారాబాద్: భారాస మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. భూ కబ్జా చేసి, అనుచరులతో బెదిరించారని సామ దామోదర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు.. జీవన్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులపైనా పోలీసులు కేసు నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లా ఈర్లపల్లి గ్రామంలో సర్వే నెంబరు 32, 35, 36, 38లో 20 ఎకరాల 20గుంటల భూమిని సామ దామోదర్‌రెడ్డి కొనుగోలు చేశారు. అతని తండ్రి పరమ్‌రెడ్డి పేరుతో ఫంక్షన్ హాల్ నిర్మించారు. 2023లో జీవన్‌రెడ్డి, అతని అనుచరులు ఫంక్షన్ హాల్ కూల్చివేసి మరో భవనం నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విషయం తెలిసి అక్కడకు వెళ్లిన తమను బెదిరించారని, బిహార్, పంజాబ్‌కి చెందిన గ్యాంగ్‌ను వాచ్‌మెన్‌లుగా పెట్టుకున్నారని తెలిపారు. రెండ్రోజుల క్రితం తమ భూమిలోకి వెళితే.. మారణాయుధాలతో బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జీవన్‌రెడ్డి తన భూమిని కబ్బా చేశారని చేవెళ్ల పీఎస్‌లో దామోదర్ రెడ్డి అనే వ్యక్తి శుక్రవారం కేసు నమోదు చేశారు. ఎర్లపల్లిలో 20 ఎకరాల 20 గుంటల భూమిని 2022లో



కొనుగోలు చేశానని బాధితుడు చెబుతున్నాడు. అయితే సర్వేనెంబర్ 32, 35, 36, 38లో ఓ ఫంక్షన్ హాల్‌ను గతంలో నిర్మించుకున్నానని, తన భూమి పక్కనే జీవన్ రెడ్డి భూమి ఉందని చెప్పాడు. 2023లో ఫంక్షన్ హాల్‌ని పడగొట్టి జీవన్‌రెడ్డి తన భూమిని కబ్జా చేశాడని సదరు బాధితుడు ఆరోపిస్తున్నాడు.

కబ్జా చేసిన భూమికి రక్షణగా పంజాబ్ గ్యాంగ్‌ను జీవన్ రెడ్డి పెట్టి తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తన భూమిని తనకు ఇవ్వాలని అడిగితే పంజాబ్ గ్యాంగ్‌తో మారణాయుధాలతో దాడి చేసి భయాభ్రాంతులకు గురి చేశారని సదరు బాధితుడు ఆందోళన వ్యక్తం చేశాడు.

తన భూమిని జీవన్‌రెడ్డి నుంచి విడిపించాలని చేవెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. తనకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని, జీవన్‌రెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందని సదరు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులపై ఆరు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

# హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

### పేరున్న హోటళ్లలోనూ దారుణమైన పరిస్థితులు

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇందులో దారుణాలు వెలుగు చూస్తున్నాయి. మనమంతా ఈ ఫుడ్‌ను ఎలా తింటున్నామో ఆలోచించే సమయమిది. పేరుకేమో పెద్ద పెద్ద హోటళ్లు అయితే .. నాణ్యతా ప్రమాణాలు మాత్రం పాటించడం లేదు. కొన్ని హోటళ్ల తీరు దారుణంగా ఉంది. హైదరాబాద్‌లో పలు హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మాదాపూర్‌లో గల రామేశ్వరం కేఫ్‌లో తనిఖీ చేశారు. రామేశ్వరం కేఫ్ అంటే ఫేమస్ హోటల్. అందులో తనిఖీ చేయగా ఏ మాత్రం శుచి, శుభ్రత కనిపించడం లేదు. పైగా గడువు ముగిసిన పాలు, పెరుగు చూసి అధికారులే ఆశ్చర్య పోయారు. రామేశ్వరం కేఫ్‌లో పాచిపోయిన ఆహార పదార్థాలను ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. గడువు ముగిసిన 10 కిలోల నందిని పెరుగు గుర్తించారు. 8 లీటర్ల పాల ఎక్స్‌పైరీ డేట్ కూడా ముగిసింది. కిచెన్‌లో సింథటిక్ ఫుడ్ కలర్ కనిపించింది. కూరలు టేస్ట్ వచ్చేందుకు వాడుతుంటారు. మోతాదుకు మించి వాడొద్దని వైద్య నిపుణులు పదే పదే హెచ్చరిస్తుంటారు. రామేశ్వరం కేఫ్‌లో కిచెన్ అధ్వానంగా ఉంది. ఎక్కడ చూసిన బొద్దింకలు కనిపించాయి. రామేశ్వరం కేఫ్‌కు ఉన్న పేరును చూసి ఫుడ్ కోసం వినియోగదారులు వస్తుంటారు. అక్కడ ఏ మాత్రం శుచి, శుభ్రత లేదు. రామేశ్వరం కేఫ్ అని కాదు మిగిలిన కొన్ని హోటళ్లు కూడా ఇలానే వ్యవహరిస్తున్నారు.



ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యటించిన సమయంలో ఆ విషయం బయట పడింది. నోటీసులు ఇస్తే.. వద్దు, ఇక నుంచి అలా చేయం అని అధికారులను బతిమి లాడుతున్నారు. తీరా చూస్తే ఎప్పటిలాగానే వ్యవహరిస్తున్నారు. హోటల్ వచ్చి తినే కస్టమర్ల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. శుచి, శుభ్రత పాటించని హోటళ్లు, ఎక్స్‌పైరీ డేట్ పూర్తయిన పదార్థాలు వాడిన హోటళ్లను శాశ్వతంగా సీజ్ చేయాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.




# రోహిత్ శెట్టి..సింగం అగెయిన్



రోహిత్ శెట్టి కాప్ యూనివర్స్ సినిమాలకు బాక్సాఫీస్ వద్ద సూపర్ క్రేజ్ ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇదే ఫ్రాంచైజీలో వస్తున్న తాజా చిత్రం సింగం అగెయిన్. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం కశ్మీర్‌లో కొనసాగుతోంది. ఇప్పటికే షూటింగ్ సందర్భంగా కశ్మీర్‌లో సహస్ర సీమా బల్ జవాన్లతో అజయ్ దేవ్‌గన్, రోహిత్ శెట్టి టీం దిగిన ఫొటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

తాజాగా సింగం మరోసారి ఆన్‌డ్యూటీలో అంటూ.. అజయ్ దేవ్‌గన్ షూటింగ్ లొకేషన్‌లో దిగిన స్టిల్ ఒకటి నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. బాజీరావు సింహం.. ఎస్ఎస్‌పీ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ జమ్మూ / కశ్మీర్ పోలీస్..జీతిని త్వరలో వస్తుందని రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ట్వీట్ చేసింది. సింగం అగెయిన్ మరో బ్లాక్ బస్టర్‌గా రికార్డులు క్రియేట్ చేయడం పక్కా అని అజయ్ దేవ్‌గన్ తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. సింగం ఫ్రాంఛైజీలో వస్తున్న మూడో పార్టు ఇది.ఈ మూవీలో రన్‌వీర్ సింగ్, అర్జున్ కపూర్, టైగర్ ష్రాఫ్, కరీనాకపూర్, దీపికాపదుకొనే, అజయ దేవ్‌గన్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. దీపికాపదుకొనే పోలీసాఫీసర్ గెటప్‌లో యాక్షన్ మూడ్‌లోకి వెళ్లిన స్టిల్ ఒకటి ఇప్పటికే సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది.

# చిరు విశ్వంభరలోకి ఆషికా రంగనాథ్



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం విశ్వంభర సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో త్రిష ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా మరో భామ విశ్వంభర టీంతో జాయిన్ అయింది. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర టీంతో ఆషికా రంగనాథ్ ప్రయాణం మొదలుపెట్టబోతుంది. బ్లాక్ బస్టర్ ఎక్స్‌పీరియన్స్ కోసం సిద్దంగా ఉండండి.. అంటూ ఆషికా రంగనాథ్‌కు స్వాగతం పలుకుతూ షేర్ చేసిన లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఏడాది నా సామి రంగ చిత్రంలో నాగార్జునకు జోడీగా మెరిసింది ఆషికా రంగనాథ్. మరి ఈ భామ విశ్వంభరలో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. తాజా అప్‌డేట్‌తో మెగాస్టార్ జెట్ స్పీడులో సినిమా పూర్తి చేసేలా ఉన్నాడని ఫుల్ ఖుషీ అవుతున్నారు చిరంజీవి అభిమానులు, మూవీ లవర్స్. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు.

# జెబ్బల గౌనులో దీపిక బేబి బంప్!



దీపికా పదుకొణే గర్భం దాల్చిన దగ్గర నుంచి బయట పెద్దగా కనిపించడం లేదు. వీలైనంత వరకూ ఇంట్లోనే సమయం గడుపుతుంది. బేబి బంప్ ఫోటోలు మాత్రం ఎక్కడా లీక్ అవ్వకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుంది. మొబైల్ ఫోన్ కి కూడా దూరంగా ఉంటుంది. ఫోన్ నుంచి విపరీతమైన రేడియషన్ ప్రమాదం పొంచి ఉండటంతో ఫోన్ కి కూడా దూరమైంది. దీంతో సోషల్ మీడియాలో ఆమె యాక్టివిటీ పూర్తిగా కనుమరుగైపోయింది.ఇల్లు..ఇంట్లో కాసేపు వ్యాయామం..కుటుంబ సభ్యులతో సమయం గడపడం..షూటింగ్ నుంచి రణవీర్ ఇంటికొస్తే ఆయన పనులు చూడటం తప్ప మరో వ్యాపకం పెట్టుకోలేదు. కొత్త సినిమాలకు కూడా డేట్లు ఇవ్వడం లేదు. ప్రసవం తర్వాత ఎలాగూ ఆరు నెలలు తప్పక విశ్రాంతి అవసరం. అప్పటి పేషెంట్ కండీషన్ బట్టి విరామం అన్నది ఆధారపడి ఉంటుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే కొత్త సినిమాలకు అడ్వాన్స్ లు కూడా తీసుకోలేదు.ఇటీవలే ఎన్నికల సందర్భంగా ముంబైలో ఓటు వేయడానికి బయటకు వచ్చారు. అదీ రణవీర్ దగ్గరుండి ఎంతో జాగ్రత్తగా తీసుకొచ్చాడు కాబట్టి రాగలిగింది. తాజాగా నెట్టింట్లో దీపిక బేబి బంప్ పిక్ ఒకటి వైరల్ అవుతోంది. అందులో దీపిక పసుపు రంగు జెబ్బల గౌను ధరించింది. గౌను అందాన్ని అభిమానులతో పంచుకునే పనిలో భాగంగా ఇలా కొన్ని ఫోటోల్ని నెట్టింట్లోకి వదిలింది. ఈ డిజైన్ లో ఉన్న కొన్ని ఫోటోల్ని షేర్ చేసింది.కెమెరా అప్పిరియన్స్ కి అనుగణంగా వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. దీపిక గర్భం దాల్చిన తర్వాత ఎలాంటి ఫోటో షూట్లలో పాల్గొనలేదు. తొలిసారి ఇలా పసుపు గౌనులో అందర్నీ పసుపు మయం చేసింది. ప్రస్తుతం ఈఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. దీపిక ఎంతో అందంగా ఉందంటూ అభిమానులు పోస్ట్ లు పెడుతున్నారు. అలాగే అభిమాన హీరోయిన్ కి పండంటి బిడ్డ పుట్టాలంటూ కోరుకుంటున్నారు.

# కృతిసనన్ పదేళ్ల సినీ ప్రయాణం



బాలీవుడ్‌లో తన తొలి సినిమా విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా నటి కృతి సనన్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ చిత్రంతో 'హీరో పంటీ'తో కృతీ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత బీటౌన్‌లో వరుస సినిమాలు చేస్తున్నారు. తన పదేళ్ల కెరీర్‌ను గుర్తు చేసుకుంటూ పోస్ట్ పెట్టారు. హిందీ పరిశ్రమకు వచ్చి 10 ఏళ్లు గడిచాయంటే నమ్మలేకపోతున్నా. నిన్ననే మొదటిసారి సెట్‌లోకి అడుగుపెట్టానేమో అనిపిస్తుంది. ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. మంచి స్నేహితులను, మరిచిపోలేని జ్ఞాపకాలు సొంతం చేసుకున్నా. నా ప్రయాణంలో భాగమై నన్ను ఆదరించిన అందరికీ, నన్ను నమ్మి ప్రోత్సహించిన దర్శకనిర్మాతలకు ఫ్యాన్స్ కు కృతజ్ఞతలు. పెద్ద కలలు కనాలి. వాటిని నిజం చేసుకునేందుకు కృషి చేయాలి. నేనూ అదే చేశాను. నా ప్రయాణంలో మరెన్నో అద్భుతాలు చూడాలనుకుంటున్నా అని రాశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పాత్రల గురించి కృతి మాట్లాడుతూ సవాల్‌తో కూడిన పాత్రలంటే తనకు ఇష్టమని అన్నారు. రోజూ కొత్తగా ప్రయత్నించే అవకాశమున్న ఇండస్ట్రీలో ఉన్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని.. ఇక్కడికి రావాలి, కలలు కనేవారికి స్ఫూర్తిగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కృతి 'దో పత్తీ'తో బిజీగా ఉన్నారు. 'బ్లూ బటర్ ఫ్లై ఫిల్మ్స్' పతాకంపై ఆమె నిర్మించనున్న తొలి చిత్రమిది.

# ఫైనల్లోకి దూసుకెళ్లిన "సన్ రైజర్స్"




ఈ ఐపీఎల్‌లో విధ్వంసక బ్యాటింగ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారిన జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్. కానీ తొలి క్వాలిఫయర్లో ఆ జట్టు బ్యాటర్లు తేలిపోయారు. రెండో క్వాలిఫయర్లోనూ బ్యాటర్ల తడబాటు కొనసాగింది.

ఐపీఎల్-17 తుది పోరుకు హైదరాబాద్

క్వాలిఫయర్-2లో రాజస్థాన్‌పై గెలుపు

షాబాజ్, అభిషేక్ మాయాజాలం

ఈ ఐపీఎల్‌లో విధ్వంసక బ్యాటింగ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారిన జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్. కానీ తొలి క్వాలిఫయర్లో ఆ జట్టు బ్యాటర్లు తేలిపోయారు. రెండో క్వాలిఫయర్లోనూ బ్యాటర్ల తడబాటు కొనసాగింది. రాజస్థాన్ ముందు నిలిచిన లక్ష్యం 176 పరుగులే. ఈ లక్ష్యం బలమైన బ్యాటింగ్ ఆర్డర్ ఉన్న రాజస్థాన్‌కు ఏం సరిపోతుందిలే అనుకున్నారంతా! అందుకు తగ్గట్లే




మెరుపులతో మొదలైంది రాయల్స్ ఛేదన. కానీ స్పిన్ స్వర్గధామమైన చెపాక్‌లో అదను చూసి స్పిన్నర్లను దించాడు కెప్టెన్ కమిన్స్. అంతే కథ మొత్తం మారిపోయింది. ఇద్దరు స్పిన్నర్లు కలిసి అయిదు వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను సన్‌రైజర్స్ వైపు తిప్పేశారు. ఇంకేముంది.. రాయల్స్ ఇంటికి, సన్‌రైజర్స్ ఫైనల్‌కు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మూడోసారి ఐపీఎల్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. తొలి క్వాలిఫయర్లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు తలవంచిన ఆ జట్టు.. శుక్రవారం రెండో క్వాలిఫయర్లో 36 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. మొదట సన్‌రైజర్స్ 9 వికెట్లకు 175 పరుగులు చేసింది. హెన్రిచ్ క్లాసెన్ (50బీ 34 బంతుల్లో 4ఐ6) టాప్‌స్కోరర్. రాజస్థాన్ బౌలర్లలో అవేష్ ఖాన్ (3/27), బౌల్ట్ (3/45), సందీప్ శర్మ (2/25) సత్తా చాటారు. అనంతరం ఛేదనలో స్పిన్నర్లు షాబాజ్ అహ్మద్ (3/23), అభిషేక్ శర్మ (2/24) విజృంభించడంతో రాజస్థాన్ 7 వికెట్లకు 139 పరుగులే చేయగలిగింది. ధ్రువ్ జురెల్ (56 నాటౌట్‌బీ 35 బంతుల్లో 7ఐ4, 2ఐ6), యశస్వి జైస్వాల్ (42బీ 21 బంతుల్లో 4ఐ4, 3ఐ6) మినహా బ్యాటర్లు తేలిపోయారు. సన్‌రైజర్స్ ఆదివారం ఫైనల్లో కోల్‌కతాతో తలపడుతుంది. 2016లో ఛాంపియన్‌గా నిలిచిన హైదరాబాద్.. 2018లో రన్నరప్ అయింది.వాళ్లిద్దరి రాకతో..: పవర్ ప్లేలో జైస్వాల్ మెరుపు బ్యాటింగ్ చూసిన వారికి రాయల్స్ సులువుగా మ్యాచ్ గెలిచేస్తుందనే అనిపించి ఉంటుంది. మరో ఓపెనర్ కోహ్లెర్ క్యాడ్‌మోర్ (10) తడబడినా.. యశస్వి స్వేచ్ఛగా బ్యాట్ ఝుళిపిస్తూ జట్టును ముందుకు నడిపించాడు.



